imma™

Surya Telugu Daily

Magic of Malls

Date: 29-03-2010 | Edition: Hyderabad | Page: 6 | Source: Bureau | Clip size (cm): W: 28 H: 16

Clip: 1 of 1

# మాల్ కా కమాల్

- దేశంలోనే అతిపెద్దది మంత్రి స్క్వేర్
- 17 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం
- 252 రిటెయిల్ అవుట్‌లెట్లు
- 10వేలకు పైగా బ్రాండ్లు



రియల్ ఎస్టేట్ రంగ అగ్రగామి మంత్రి డెవలపర్స్ సంస్థ ఇటీవలే బెంగళూరులో ఆరంభించిన మంత్రి స్క్వేర్ దేశంలోనే అతిపెద్ద మాల్‌గా పేరుగాంచింది. 17 లక్షల చ.అ.విస్తీర్ణంలో ఇది నెలకొంది. బెంగళూరులో రిటెయిల్ ల్యాండ్‌స్కేప్‌నే ఇది మార్చేసింది. ఈ మాల్‌లో మొత్తం 252 రిటెయిల్ అవుట్‌లెట్లు ఉన్నాయి. పది వేలకు పైగా బ్రాండ్లు ఇందులో లభిస్తాయి. దీని నిర్మాణానికి రూ. 500 కోట్లు వెచ్చించారు. ఈ మాల్ సుమారు 4,600 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగు ణం గా రూపుదిద్దుకున్న ఈ మాల్ ఎన్నో విశిష్టతలను కలిగిఉంది. మంత్రిస్క్వేర్ అటు కొనుగోలుదారులకు ఇటు విభిన్న బ్రాండ్లకు కూడా ఒక గమ్యస్థానంగా ఉంటుందని సంస్థ సీఎండీ సుశీల్ మంత్రి అన్నారు. ప్రపంచంలోని ఎన్నో విజయవంతమైన మాల్స్ బాగా అధ్యయనం చేసిన అనంతరం మంత్రి మాల్‌కు రూపకల్పన చేశారు.

అంతర్జాతీయ అర్కిటెక్టులెందరో దీన్ని రూపుదిద్దుకోవడంలో కీలకపాత్ర వహించారు. ఇక్కడి పార్కింగ్ స్థలంలో ఏకకాలంలో 1,800 కార్లు, 550 ద్విచక్రవాహనాలు పార్క్ చేయవచ్చు. కొనుగోలుదారుల సౌలభ్యానికి అనుగుణంగా ఒక విభాగంలోని వివిధ బ్రాండ్లకు ఒకే చోట స్థలం కేటాయిం చారు. తద్వారా కొనుగోలుదారులు తమకు కావాల్సిన వస్తువును వివిధ బ్రాండ్లలో నుంచి తేలిగ్గా ఎంచుకోవచ్చు. ప్రతి అంశంలోనూ అంతర్జాతీయ శైలి, నాణ్యం, ప్రమాణాలు ఉండేలా నిర్వాహకులు చూశారు. బాగా వెడల్పుగా ఉండే కారి డార్లను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. కొన్ని కారిడార్లు 40 అడుగుల వెడల్పు కూడా ఉన్నాయి. బాగా రద్దీగా ఉన్న వేళల్లో కూడా కొనుగోలుదారులు సౌఖర్యవంతంగా అటూ ఇటూ తిరిగేందుకు ఇవి తోడ్పడుతాయి.

బెంగళూరులో ఇప్పుడు ఇదొక పర్యాటక కేంద్రంగా కూడా మారుతోంది. షాపింగ్, డైనింగ్, ఎంటర్‌టెయిన్‌మెంట్ అప్షన్స్

10 గంటల నుంచి రాత్రి 9.30 వరకూ ఈ మాల్ తెరచి ఉంటుంది. ఫుడ్ అండ్ బీవరేజెస్ విభాగాలు రాత్రి 11.30 వరకూ తెరచి ఉంటాయి. కొనుగోలుదారులు షాపింగ్ చేసేందుకు వీలుగా వివిధ విభాగాల్లో వివిధ రకాల బ్రాండ్లకు



చెందిన 250 స్టోర్స్ ఉన్నాయి. దీనిలో ప్రధానంగా 6 యాంకర్ స్టోర్స్ ఉన్నాయి. స్పార్ హైపర్‌మార్కెట్ దేశంలోనే తన అతిపెద్ద అవుట్‌లెట్‌ను ఇందులో కలిగిఉంది. లైఫ్‌స్టయిల్, షాపర్స్ స్టాప్, పాంటలూన్, రిలయన్స్ ట్రెండ్స్, మార్క్స్ అండ్ స్పెన్స్, 1497 సీట్ల కెపాసిటీతో కూడిన 6 స్క్రీన్ ఐనాక్స్ మల్టీప్లెక్స్‌లు

12 లేన్ అమోబా బౌలింగ్ అలే కూడా ఉంది.

**ఎన్నింటిలోనో ఫస్ట్...**

దేశంలో అతిపెద్ద మాల్ అనే గాకుండా మరెన్నో విధాలుగా కూడా ఈ మాల్ అగ్రగామిగా నిలిచింది. మొదటి టాకో బెల్ (యమ్ ఇంటర్నేషనల్ క్యూఎస్ఆర్ చెయిన్) దీనిలో నెలకొంది. తన మొదటి ప్రీమియం లాంజ్‌ను ఐనాక్స్ దీనిలో ఆరంభించనుంది. ఇందులో 71 సీట్లు ఉంటాయి. ఓవీఎస్ (ఇటలీ) తన మొదటి స్టోర్‌ను ఏప్రిల్‌లో మంత్రి స్క్వేర్‌లో నెలకొల్పనుంది. టీస్పాట్, అల్కాట్, సన్‌గ్లాస్ హట్, బోగి, కళాంజలి, ఎర్లీ లెర్నింగ్ సెంటర్ లాంటి జాతీయ బ్రాండ్లు అన్ని కూడా తమ మొదటి అవుట్‌లెట్‌ను దీనిలో ఏర్పాటు చేస్తున్నాయి.

**లీజర్ టైమ్...డైనింగ్ ఆప్షన్స్**

జాతీయ, అంతర్జాతీయ ఫ్లేవర్లు ఎన్నో ఇక్కడ లభిస్తాయి. బెంగళూరులోనే అతిపెద్దదైన ఫుడ్ కోర్ట్, డైనింగ్ ఏరియాను

అవుట్‌లెట్లున్నాయి. ఒక లక్ష చ.అడుగుల విస్తీర్ణంతో ఫుడ్ కోర్ట్ ఉంది.ఏకకాలంలో సుమారు 1,000మంది ఇక్కడ గడపవచ్చు. ఓరియెంటల్, నార్త్ ఇండియన్, సౌత్ ఇండియా, పిజ్జా, స్నాక్స్, చాట్స్, జ్యూస్‌లు లభ్యమవుతాయి.

**స్థానిక రిటెయిల్ బ్రాండ్లకూ అవకాశం**

స్థానిక సంప్రదాయక రిటెయిల్ బ్రాండ్లు ఎన్నో మంత్రి స్క్వేర్‌లో తమ అవుట్‌లెట్లు ఏర్పాటు చేశాయి. విజయలక్ష్మి శారీస్, ఫొజాల్స్, వస్త్ర, సాచ్, దావనం జ్యుయెలర్స్ లాంటివి వీటిలో ఉన్నాయి. అంతర్జాతీయ, జాతీయ, స్థానిక బ్రాండ్ల సమ్మేళనంగా మంత్రి స్క్వేర్ విలసిల్లుతోంది.

**టెక్నాలజీకి, సురక్షితకు ప్రాధాన్యం**

ఈ మాల్‌లో అత్యాధునిక సాంకేతికతను వినియోగించారు. సాధారణ తనిఖీలతో పాటుగా క్లోజ్ సర్క్యూట్ కెమెరా టీవీ మాల్‌లోని ప్రతీ భాగాన్ని కవర్ చేస్తాయి. అత్యవసర సమయంలో ఉపయోగించేందుకు వీలుగా ఎమర్జెన్సీ స్టెయిర్‌కేస్ ఉంది. మాల్ అంతటా విస్తరించి ఉన్న ఎస్కలేటర్లు, ఎలివేటర్లు కొను